కస్తూర్బా పాఠశాలలో విచారణ

విచారణ చేస్తున్న క్వాలిటీ కంట్రోల్ కో ఆర్డినేటర్ సత్యనారాయణమూర్తి

కన్నెపల్లి, మార్చి 31 : భీమిని మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో సోమవారం విద్యాశాఖ క్వాలిటీ కంట్రోల్ కో ఆర్డినేటర్ సత్యనారాయణమూర్తి విచారణ చేపట్టారు. మూడు రోజుల క్రితం పాఠశాలలో పనిచేస్తున్న బయోసైన్స్ ఉపాధ్యాయురాలు సుజాత.. విద్యార్థినులను కొట్టినట్లు పలు పత్రికల్లో రావడంతో మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ స్పందించారు. విచారణ చేపట్టాలని డీఈవోను ఆదేశించారు. దీంతో సోమవారం విచారణ చేపట్టారు. విద్యార్థినులను విచారించగా, ఉపాధ్యాయులు కొట్టారని తెలిపారు. విద్యార్థులపై అకారణంగా ఉపాధ్యాయులు చేయిసుకోవడం వాస్తవమేనని విచారణలో తేలిందని, ఈ విషయాన్ని నివేదిక రూపంలో కలెక్టర్‌కు అందించనున్నట్లు సత్యనారాయణమూర్తి తెలిపారు. ఇలాంటి ఘటనలు జరుగకుండా చూడాలని, కేజీబీవీ ప్రత్యేకాధికారిణికి, ఉపాధ్యాయులకు సూచించారు. ఎంఈవో కృష్ణమూర్తి ఉన్నారు.

విరమణ కార్మికులకు సన్మానాలు



శ్రీరాంపూర్ : విరమణ కార్మికుడిని సన్మానిస్తున్న అధికారులు, సరేందర్‌రెడ్డి

శ్రీరాంపూర్, మార్చి 31 : శ్రీరాంపూర్ గనులు, డిపార్ట్‌మెంట్లపై పనిచేసి ఉద్యోగ విరమణ పొందుతున్న కార్మికులను సోమవారం అధికారులు, నాయకులు ఘనంగా సన్మానించారు. ఎస్సార్పీ 3గనిలో ఫిట్టర్ హెల్పర్‌గా విరమణ పొందుతున్న దాసరి సమ్మిరెడ్డిని గని మెనేజర్ వెంకటేశ్వర్లు, టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి సురేందర్‌రెడ్డి సత్కరించారు. బెనిఫిట్ చెక్కులు అందించారు. టీబీజీకేఎస్ పిట్ కార్యదర్శి వెంకట్‌రెడ్డి, నాయకులు భాస్కర్, ఉత్తేజ్‌రెడ్డి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఎస్సార్పీ 1 గనిపై గుమ్మడి సత్తయ్యను మేనేజర్ విజయ్‌కుమార్, టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు పెట్టం లక్ష్మణ్ సన్మానించారు. నాయకులు వికాస్, మెడం తిరుపతి, బత్తుల రాజేశం, రవిచందర్ పాల్గొన్నారు. అలాగే ఆర్కే-7 గనిలో విరమణ పొందుతున్న ఎలక్ట్రికల్ ఫోర్‌మన్ ఫ్రాన్సిస్‌ను గని మేనేజర్ జంగిల్ తిరుపతి, టీబీజీకేఎస్ నాయకుడు బానోత్ రాజునాయక్, ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షుడు జెట్టి శంకర్‌రావు, ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి సారయ్య సత్కరించారు. బెనిఫిట్ చెక్కులు అందించారు. నాయకులు గరిగి స్వామి, పేరం రమేశ్, ప్రేమ్‌కుమార్, విజయ్, ప్రణయ్, నాగరాజు పాల్గొన్నారు.

రెబ్బెన/తాండూర్, మార్చి 31 : బెల్లంపల్లి ఏరియా బీపీఏ ఓసీపీ మైన్‌లో అసిస్టెంట్ సూపరింటెండెంట్ (పీఏ) కాట్కూరి రాజేందర్ దంపతులను బీపీఏ ఓసీపీ టూ ఎక్స్‌టెన్షన్ మైన్ పీవో రాజమల్లు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ గోలేటి బ్రాంచ్ కార్యదర్శి ఎస్ తిరుపతి, డీజీవీం(సెక్యురిటీ) ఉమాకాంత్, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, గని మేనేజర్ మహేశ్, సీనియర్ పీవో ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

రెబ్బెన/తాండూర్ : రాజేందర్ దంపతులతో అధికారులు

సెక్షన్ ఆఫీసర్లుగా ఉద్యోగోన్నతి

కోటపల్లి, మార్చి 31 : కోటపల్లి మండలం అటవీ శాఖలో బీట్ అధికారులుగా విధులు నిర్వహిస్తున్న ఇద్దరికి ఉద్యోగోన్నతి లభించింది. కోటపల్లి మండలం ఆలుగామ బీట్ అధికారి రాజేందర్.. జన్నారం అటవీ డివిజన్ పరిధిలోని తాళ్లపేట రేంజ్ మ్యాదరిపేట సెక్షన్ అధికారిగా, పిన్నారం బీట్ అధికారి సత్యనారాయణ.. బెల్లంపల్లి డివిజన్ ధర్మరావు పేట సెక్షన్ అధికారిగా ఉద్యోగోన్నతి పొందారు. వీరిని ఉన్నతాధికారులు అభినందించారు.

బండి సంజయ్‌పై బీఆర్ఎస్ ఫిర్యాదు

జైపూర్ పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

జైపూర్, మార్చి 31 : తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖర్‌రావుపై కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను బీఆర్ఎస్ పార్టీ జైపూర్ మండల నాయకులు ఖండించారు. ఆయనపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని సోమవారం పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వారిలో నియోజకవర్గ ఇన్‌చార్జి రాజారమేశ్, పార్టీ మండలాధ్యక్షుడు అరవిందరావు, నాయకులు మేడి తిరుపతి, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భంతె భదంత్ ధమ్మ సారథి జన్మదినం

వాంకిడి, మార్చి 31 : మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్‌లో ఆల్ ఇండియా బుద్ధిష్ట్ సంఘం ప్రధాన కార్యదర్శి భంతె భదంత్ ధమ్మ సారథి జన్మదిన వేడుకలను అంబేద్కర్ యువజన సంఘం, సమతా సైనిక దళ్, శ్రమినేర్ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మాట్లాడారు. వాంకిడి శ్రామినేర్ సంఘం అధ్యక్షుడు మహా కశ్యప్ పాండుజి జాడే, శ్రామినేర్లు ధమ్మ వంశ్ దుర్గం మనోజ్, ధమ్మ చేతన శ్యామ్‌రావు, ధమ్మ ప్రకాశ్ రాంటెంకి ప్రతాప్, ధమ్మదీప్ దుర్గం సందీప్, వినయ్ బోధి దుర్గం రాకేశ్, ధమ్మ విజయ్ కొయ్యాల మహేశ్, ధమ్మధర్ రాంటెంకి శ్రీధర్, విద్యాసాగర్ బోధి విద్యాసాగర్ ఉప్రే, అంబేద్కర్ యువజన సంఘం కోశాధికారి విజయ్ ఉప్రే, కార్యదర్శి శివాజీ సమాజ అధ్యక్షుడు ఖోబ్రగడే విలాస్, మునార్కర్ రమేశ్, డిలాజీ, జనార్, గౌతమ్, సంగదీప్, వెంకట్, మారుతి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

కఠినంగా శిక్షించాలి

కాసిపేట, మార్చి 31 : ఇంద్రవెల్లి మండలం కెస్లాపూర్ గ్రామ పరిధి నాగోబా దేవతా సన్నిధి సమీపంలోని ఆదివాసీ కుల దైవం గోండి ధర్మ గురు హిరాసుకా జెండాలకు నిప్పు పెట్టిన గుర్తుతెలియని దుండగులను కఠినంగా శిక్షించాలని జిల్లా పర్ధాన్ పురోహిత్ ఉపాధ్యక్షుడు మడావి అనంత రావు డిమాండ్ చేశారు. కాసిపేట మండలం చింతగూడలో సోమవారం ఆయన మాట్లాడారు. ఆదివాసీ తెగల్లో ఆదివాసుల ఐక్యత ఓర్వలేని కొందరు ఇలాంటి హేయమైన చర్యలకు పాల్పడడం శోచనీయమన్నారు. రాష్ట్రీయ పర్ధాన్ జన్ జాతి ఉత్తన్ సంఘటన్ మండల ప్రధాన కార్యదర్శి మడావి మన్ మోహన్, గేడం పాండు రంగా, గేడం లక్ష్మణ్, ఆర్క రాము, పెందోర్ లక్ష్మణ్, పెంద్రం శ్రీను, ఆర్క వినోద్, ఆర్క మాణిక్ రావ్, ఆర్క సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

కాసిపేట, మార్చి 31 : కాసిపేట మండల కేంద్రంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. మొత్తం 8 మంది లబ్ధిదారులకు మండలాధ్యక్షుడు రత్నం ప్రదీప్ చేతుల మీదుగా అందించారు. మండల ప్రధాన కార్యదర్శి మైదం రమేశ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు గోలేటి స్వామి, రాంచందర్ పాల్గొన్నారు.

ఎంతకాలం.. వైకుంఠధామాల నిర్మాణం

కేసీఆర్ హయాంలో నస్పూర్‌లో రెండింటికి రూ.2 కోట్లు మంజూరు

- కాంగ్రెస్ ప్రభుత్వంలో నీలినీడలు.. నిలిచిన నిధులు
- పనులు ఆపేసిన కాంట్రాక్టర్లు
- అందుబాటులోకి తేవాలని ప్రజల డిమాండ్

నస్పూర్ మున్సిపాలిటీ పరిధి సీసీసీ సింగరేణి స్థలం, సీతారంపల్లి గోదావరి రేవులో వైకుంఠధామాల నిర్మాణాలకు బ్రేకులుపడ్డాయి. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో మంజూరైన పనులకు.. ప్రస్తుత సర్కారు అలసత్వం.., అధికారుల నిర్లక్ష్యానికి తోడు మున్సిపాలిటీ కాస్త కార్పొరేషన్‌గా మారడంతో నిధులు నిలిచిపోయి నీలినీడలు కమ్ముకున్నాయి. కాగా, శ్మశానవాటికలు అందుబాటులోకి రాకపోవడంతో పాత పద్ధతిలోనే దహన సంస్కారాలు కొనసాగిస్తున్నామని, వెంటనే కొత్తవి అందుబాటులోకి తేవాలని ప్రజల నుంచి డిమాండ్లు వినిపిస్తున్నాయి. **- సీసీసీ నస్పూర్, మార్చి 31**

కేసీఆర్ ప్రభుత్వ హయాంలో 2022లో అన్ని మున్సిపాలిటీల్లో వైకుంఠధామాలు నిర్మించాలని సంకల్పించింది. ఈ మేరకు అత్యధిక జనాభా ఉన్న నస్పూర్‌లో రెండు నిర్మించాలని అప్పటి పాలకవర్గం నిర్ణయించింది. ఈ మేరకు మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాల్లో స్థలాలను పరిశీలించారు. చివరికి సీసీసీ టౌన్‌షిప్‌లోని కేజీబీవీ వెనుక భాగంలో గల సింగరేణి స్థలంలో ఇప్పటికే ఉన్న స్మశానవాటికను, సీతారాంపల్లి గోదావరి వద్ద ఉన్న మరో స్మశానవాటిక స్థలాన్ని ఎంపిక చేశారు. సీసీసీలో ఒక వైకుంఠ ధామం, గోదావరి రేవులో మరోటి నిర్మాణం చేపట్టారు. అయితే ఎన్నికలు రావడం.., ప్రభుత్వం మారడంతో వీటిపై నీలినీడలు కమ్ముకున్నాయి. నిధులు నిలిచిపోయాయి. ప్రస్తుతం మున్సిపాలిటీ కాస్తా మున్సిపల్ కార్పొరేషన్‌గా మారడంతో పనులు అసంపూర్తిగానే మిగిలిపోయాయి. నిధులు వస్తేనే పనులు జరగాలి, ఒక వేళ విడుదల చేయకుంటే వీటి నిర్మాణం ప్రశ్నార్థకమే.

అసంపూర్తిగా వైకుంఠధామం నిర్మాణ పనులు

నిలిచిపోయిన నిర్మాణ పనులు..

నస్పూర్ పట్టణంలో 80 వేల పైచిలుకు జనాభా ఉంది. 60 వేల మందికిపైగా ఓటర్లు ఉన్నారు. సింగాపూర్, నస్పూర్, తాళ్లపల్లి, తీగల్‌పహాడ్‌లు గ్రామ పంచాయతీలుగా కొనసాగాయి. ప్రత్యేకంగా వైకుంఠధామాలు లేవు. సీతారాంపల్లి గోదావరి ఇన్‌టెక్‌వెల్, శ్రీరాంపూర్, కృష్ణకాలనీ, సీసీసీ టౌన్‌షిప్, విలేజ్‌నస్పూర్, ఫ్లడ్‌కాలనీ ఇలా ఎవరి ప్రాంతాల్లో వారు దహన సంస్కారాలు చేసేవారు. నీటి లభ్యత ఉండడంతో ఎక్కువ శాతం మంది సీతారాంపల్లి గోదావరి ఇన్‌టెక్‌వెల్ వద్దకు వెళ్లేవారు. నస్పూర్ మున్సిపాలిటీగా ఏర్పడడం.. తెలంగాణ తొలిముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని మున్సిపాలిటీల్లో వైకుంఠదామాలు నిర్మించి చివరి మజిలికి చిరు కానుకగా ఇవ్వాలనే సంకల్పించడంతో నస్పూర్‌కు వైకుంఠధామం మంజూరైంది. ఎక్కువ జనాభా ఉండడంతో టీయూఎఫ్ఐడీసీ రూ.2 కోట్లతో నిర్మిస్తున్నారు. ఇందులో సీసీసీలో ఒకటి, గోదావరి ఒడ్డున మరోటి రూ.కోటి నిధుల చొప్పున నిర్మిస్తున్నారు. సీసీసీలో 50 శాతం.., గోదావరి వద్ద 15 శాతం వరకు పనులు జరిగాయి. ప్రభుత్వం మారడంతో గతంలో వీటికి కేటాయించిన నిధులు విడుదల కాలేదు. దీంతో కాంట్రాక్టర్ పనులను నిలిపివేశారు. వైకుంఠధామాలు అందుబాటులోకి రాకపోవడంతో పాత పద్ధతిలోనే దహన సంస్కారాలు కొనసాగిస్తున్నామని, వెంటనే పనులు పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

సీసీసీలోని వైకుంఠదామం

మందమర్రిలో..

తాండూర్‌లో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

భక్తిశ్రద్ధలతో రంజాన్

జిల్లాలో ముస్లింలు సోమవారం రంజాన్ పండుగను భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఈద్గాలు, మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముస్లిం మత పెద్దలు దువా నిర్వహించి పండుగ ప్రత్యేకత గురించి వివరించారు. ఒకరికొకరు ఆలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. బంధు మిత్రులను ఇంటికి ఆహ్వానించి తీపి వంటకాలతో విందు ఏర్పాటు చేశారు. ఆయా చోట్ల ఈద్గాల వద్ద ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, నాయకులు ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. **- నమస్తే నెట్‌వర్క్, మార్చి 31**

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ఈద్గా వద్ద ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి, డీసీసీ అధ్యక్షుడు విశ్వ ప్రసాద్ రావు, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, పలు పార్టీల నాయకులు ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యకర్తలు, నాయకుల ఇండ్లకు వెళ్లి ఆతిథ్యాన్ని స్వీకరించారు. జిల్లా కేంద్రంలో రంజాన్ వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరిగాయి. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని క్వారీ, బస్టాండ్ ఈద్గాల వద్ద ముసిలంలకు ఎమ్మెల్యే ప్రేంసాగర్ రావు శుభాకాంక్షలు తెలిపారు. బస్టాండ్ ఎదురుగా ఈద్గా, ఆండాలమ్మ కాలనీలోని మసీదు వద్ద ముస్లింలకు మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నడిపెల్లి విజిత్ రావు శుభాకాంక్షలు తెలియజేశారు. సీసీసీ నస్పూర్‌లోని విలేజ్ నస్పూర్, ఫ్లడ్‌కాలనీ, సీసీసీ తదితర ప్రాంతాల్లోని ఈద్గాల వద్ద ప్రార్థనలు చేశారు. సీఐ ఆకుల అశోక్, సీసీసీ నస్పూర్ ఎస్ఐ సుగుణాకర్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. శ్రీరాంపూర్ ఆర్కే 6 గాంధీ నగర్, కృష్ణకాలనీ, శ్రీరాంపూర్ కాలనీ బస్టాండ్, ఆర్కే 8 భగత్‌సింగ్‌నగర్‌లోని మసీదుల్లో ప్రార్థనలు చేశారు. మాజీ కౌన్సిలర్ పూదరి కుమార్ ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. ఇమామ్‌లను సన్మానించారు. మైనార్టీ సభ్యులు ఎండీ రఫీక్‌ఖాన్, నయాబ్‌ఖాన్, హన్మాన్ దీక్షా సేవా సమితి సభ్యుడు మొగిళి పాల్గొన్నారు. వేమనపల్లి మండలం నీల్వాయిలోని ఈద్గా వద్ద ముస్లింలకు మాజీ జడ్పీటీసీ సంతోష్‌కుమార్, నాయకులు సమ్మయ్య మాదిగ, సృజన నర్సింగరావు, హరీశ్‌గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. జైపూర్ మండలం ఇందారం, జైపూర్, గంగిపెల్లి, కుందారం, వివిధ గ్రామాల్లో ప్రార్థనలు చేశారు. ఇందారం ఈద్గా వద్ద శ్రీరాంపూర్ సీఐ వేణు చందర్, జైపూర్ ఎస్ఐ శ్రీధర్ బందోబస్తు చర్యలు చేపట్టారు. రెబ్బెన మండలంలో ముస్లింలకు మాజీ జడ్పీటీసీ వేముర్ల సంతోష్, మాజీ ఎంపీటీసీ పెసరి మధు నయ్య, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ కుందారపు శంకరమ్మ, నాయకులు బొమ్మినేని శ్రీధర్, మోడెం చిరంజీవిగౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. ఎస్ఐ చంద్రశేఖర్ బందోబస్తు పర్యవేక్షించారు. కెరమెరి మండల కేంద్రంతో పాటు, ఝరి, సూర్దాపూర్‌లో ప్రార్థనలు చేశారు. ఎస్ఐ విజయ్ చిన్నారులకు స్వీట్లు పంచారు. దహెగాం మండలం మొట్లగూడ, గిరివెల్లి, ఒడ్డుగూడ, దహెగాం, ఐనం, బీబ్రా, కోత్మీర్, గొర్రెగుట్ట గ్రామాల్లోని ఈద్గాల వద్ద ప్రార్థనలు చేశారు. కన్నెపల్లి మండలం ముత్తాపూర్, చింతపూడి, లింగాల గ్రామాల్లో ప్రార్థనలు చేశారు. సిర్పూర్(యూ) మండల కేంద్రంలోని ఈద్గా వద్ద ఎస్ఐ రామకృష్ణ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. మన్సూర్, అబ్దుల్, అయ్యూబ్ తదితరులు పాల్గొన్నారు. బెజ్జూర్ మండల కేంద్రంతో పాటు, కుకుడ, మర్తిడి, ఎల్కపల్లి, గోల్కొండ గ్రామాల్లో ప్రార్థనలు చేశారు. చెన్నూర్, మందమర్రి పట్టణంలోని మార్కెట్, పాత బస్టాండ్ ఏరియాల్లోని ఈద్గాల వద్ద చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ శుభాకాంక్షలు తెలిపారు. క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధి రామకృష్ణాపూర్‌లో, పట్టణంలోని ఏజోన్ డబుల్ బెడ్రూంల సముదాయం ఎదుట ఈద్గాలో.., అలాగే తాండూర్.., కోటపల్లి.., వాంకిడి మండలాల్లో వేడుకలు నిర్వహించారు.

బెజ్జూర్ : ఈద్గా వద్ద ఆలింగనం చేసుకుంటున్న ముస్లింలు

సీసీసీ నస్పూర్ : సీసీసీ ఈద్గా వద్ద..

బెల్లంపల్లిలో 97 శాతం బొగ్గు ఉత్పత్తి

రెబ్బెన, మార్చి 31 : బెల్లంపల్లి ఏరియాలోని గనులు 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను 97 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు ఇన్‌చార్జి జీఎం మచ్చగిరి నరేందర్ తెలిపారు. గోలేటి జీఎం కార్యాలయంలో సోమవారం ఉత్పత్తి, ఉత్పాదకత వివరాలు వెల్లడించారు. ఏరియాకు సింగరేణి సంస్థ 38.50 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యం నిర్దేశించగా, 37.50 లక్షల టన్నుల(97 శాతం) ఉత్పత్తి సాధించినట్లు వివరించారు. మార్చిలో 4.70 లక్షల టన్నులకు గాను 116 శాతంతో 5.43 లక్షల టన్నులు సాధించినట్లు తెలిపారు. సమావేశంలో ఏరియా ఎస్‌వోటూ జీఎం రాజమల్లు, డీజీఎం(ఐఈడీ) ఉజ్వల్ కుమార్ బెహరా, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, సీనియర్ పీవో ప్రశాంత్ ఉన్నారు.

మందమర్రి, మార్చి 31 : మందమర్రి ఏరియాలో 78 బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు జీఎం జీ దేవేందర్ తెలిపారు. ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో ఆయన వివరాలు వెల్లడించారు. 34.5.6 లక్షల టన్నులకు గాను 27.1 లక్షల టన్నులు ఉత్పతిత సాధించినట్లు తెలిపారు. మార్చి నెలలో 2.54 లక్షల టన్నులకు గాను 2,56,952 టన్నులతో 101 శాతం ఉత్పత్తి సాధించినట్లు పేర్కొన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి 27.8 లక్షల టన్నుల ఉత్పత్తిని లక్ష్యంగా సంస్థ కేటాయించిందని వివరించారు. సమావేశంలో ఎస్‌వోటూ జీఎం విజయప్రసాద్, ఐఈడీ రాజన్న, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, డీవైపీఎం మైత్రేయ బంధు, డీవైజీఎం(సివిల్) రాము తదితరులు పాల్గొన్నారు.

గోలేటి జీఎం కార్యాలయంలో ఉత్పత్తి వివరాలు వెల్లడిస్తున్న ఇన్‌చార్జి జీఎం మచ్చగిరి నరేందర్

మందమర్రిలో వివరాలు వెల్లడిస్తున్న జనరల్ మేనేజర్ జీ దేవేందర్

3న జంబుగా ఐటీడీఏ నర్సరీ పండ్ల తోటల వేలం

ఆసిఫాబాద్ టౌన్, మార్చి 31 : ఐటీడీఏ ఉట్నూర్ పరిధిలోని జంబుగా ఉద్యాన నర్సరీ మామిడి తోటల వేలం ఏప్రిల్ 3న నిర్వహిస్తున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కుష్బూ గుప్తా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఏడాది వేలంపాటలో మూడేళ్ల (2025, 2026, 2027) పంట కాలానికి కలిపి తోటల వేలం వేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల వ్యాపారస్తులు రూ.10 వేలు ధరావత్తుతో ఏప్రిల్ 3న ఉదయం 11 గంటలకు జంబుగా ఉద్యాన నర్సరీలో జరిగే బహిరంగ వేలంలో పాల్గొనాలని సూచించారు. వివరాలకు 88974 78825, 94410 20755 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

బెల్లంపల్లి, మార్చి 31: మండలంలోని కన్నాల గ్రామ ఉద్యానవన నర్సరీస్‌లో మామిడితోట, సరుగుడు చెట్లకు 3వ తేదీన బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు మండల ఉద్యానవన అధికారి సుప్రజ తెలిపారు. పాల్గొనేవారు సరుగుడు చెట్లకు రూ.5 వేలు, మామిడి చెట్లకు రూ.వెయ్యి ధరావతుత ముందస్తుగా చెల్లించాలని పేర్కొన్నారు. వివరాలకు 89777 13955 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

తాండూర్, మార్చి 31 : బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామ శివారు ఉద్యాన నర్సరీలోని సరుగుడు, మామిడి చెట్లకు సంబంధించి ఏప్రిల్ 2న వేలం ఉంటుందని ఉద్యాన శాఖ అధికారి అర్చన ఒక ప్రకటనలో తెలిపారు. మంచిర్యాల జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమశాఖ ఆధ్వర్యంలో ఉదయం 11 గంటలకు వేలం ఉంటుందని పేర్కొన్నారు. ఆసక్తి గలవారు పాల్గొనాలని కోరారు.

టైర్ పగిలి ఆటో బోల్తా

రెబ్బెన, మార్చి 31 : రెబ్బెన మండల కేంద్రం నుంచి తుంగెడ గ్రామానికి వెళ్తున్న ఆటో ముందు టైర్ పగిలి బోల్తా పడడంతో అందులోని ఏడుగురికి గాయాలయ్యాయి. స్థానికులు, ప్రయాణికులు తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీనివాస్ తన ఆటోలో ప్రయాణికులు తుంగెడకు చెందిన రవీందర్, లచ్చుంబాయి, రాజుబాయి, సంతోష్, శ్యాంరావ్, విజయల క్ష్మితో తుంగెడకు బయల్దేరారు. గంగాపూర్ శివారులో గల కేజీబీవీ దాటిన తరువాత ముందు టైర్ పగిలిపోయింది. దీంతో ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. దీంతో రవీందర్, లచ్చుంబాయి, రాజుబాయికి తీవ్ర, సంతోష్, శ్యాంరావ్, విజయలక్ష్మి, శ్రీనివాస్‌కు స్వల్ప గాయాలయ్యాయి. వారిని స్థానికులు రెబ్బెన ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం బెల్లంపల్లి దవాఖాకు, అక్కడి నుంచి మంచిర్యాల తీసుకెళ్లారు.

కిందపడి ఒకరు మృతి

మంచిర్యాల అర్బన్, మార్చి 31 : హాజీపూర్ మండలం కొలాంగూడకు చెందిన అత్తం భీము (62) కింద పడి మృతి చెందినట్లు పట్టణ ఎస్ఐ వినీత సోమవారం తెలిపారు. భీము రోజులాగే సోమవారం మేకలు మేపేందుకు వెళ్లి ఇంటికి వచ్చాడు. ఆ తర్వాత ఊళ్లోకి వెళ్లాడు. తిరిగి రాకపోయేసరికి కుటుంబ సభ్యులు వెతుకుతుండగా, కొలాంగూడ వచ్చే మార్గంలో రోడ్డు పక్కన పడిపోయి ఉన్నాడు. కుటుంబ సభ్యులు దవాఖానకు తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మద్యం మత్తులో గానీ, ఇతర కారణాలతో కింద పడి మృతి చెందినట్లు కొడుకు చిన్ను ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

మంచిర్యాల అర్బన్, మార్చి 31 : మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ఆర్ కాలనీలో తాళం వేసి ఉన్న ఇంట్లో దొంగతనం జరిగినట్లు పట్టణ ఎస్ఐ ముత్తె ప్రవీణ్ కుమార్ సోమవారం తెలిపారు. ఎస్ఆర్ఆర్ కాలనీకి చెందిన తోగరి రాధాకృష్ణ మార్చి 29న ఇంటికి తాళం వేసి హైదరాబాద్ వెళ్లారు. 30న తిరిగి వచ్చి చూసే సరికి ఇంటి తాళం పగలగొట్టి ఉంది. లాకర్‌లోని 20 తులాల బంగారం, 50 తులాల వెండి దొంగలు ఎత్తుకెళ్లారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెల్లడించారు.

ఇళ్ల పట్టాలు ఇవ్వాలి

బెల్లంపల్లి, మార్చి 31 : పట్టణంలో ఇళ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు పట్టాలు ఇవ్వాలని, లేకపోతే ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఎంసీపీఐ జిల్లా సహాయక కార్యదర్శి వెంకటేశ్ హెచ్చరించారు. పట్టణంలోని 34 వార్డుల్లో కేసీఆర్ ప్రభుత్వ హయాంలో కొందరు లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలు పంపిణీ చేశారని గుర్తు చేశారు. బ్యాంకుల్లో చాలా మంది లబ్ధిదారులు డబ్బు చెల్లించారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర కాలమవుతున్నా పట్టాలు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇళ్లపట్టాలు ఇవ్వకపోతే ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

గురుకులాల ప్రవేశ గడువు పొడిగింపు

ఆసిఫాబాద్ టౌన్/నస్పూర్, మార్చి 31 : మహాత్మా జ్యోతి బాపూలే బీసీ గురుకులాలలో 2025-26 విద్యా సంవత్సరానికి 6 నుంచి 9వ తరగతి వరకు బ్యాక్ లాక్ సీట్ల భర్తీ కోసం దరఖాస్తు గడువు ఏప్రిల్ 6 వరకు పొడిగించినట్లు కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా గురుకులాల సమన్వయ అధికారి శ్వేత, మంచిర్యాల జిల్లా కన్వీనర్ సేరు శ్రీధర్ సోమవారం వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. ప్రవేశాల గడువు మార్చి 31తో ముగిసిన నేపథ్యంలో గురుకుల ఆదేశానుసారం గడువు పొడిగించినట్లు పేర్కొన్నారు. విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, ఏప్రిల్ 20న పరీక్ష ఉంటుందని తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

నాసిరకంగా రోడ్ల నిర్మాణం

వేమనపల్లి, మార్చి 31 : వేమనపల్లి మండలంలో ఉపాధి హామీ కింద చేపడుతున్న సీసీ రోడ్ల పనులు నాసిరకంగా చేపడుతున్నారని బీజేపీ నాయకులు సోమవారం వేమనపల్లిలో నిరసన వ్యక్తం చేశారు. మట్టి కలిపిన నాసిరకం ఇసుక వాడడం, సరిగా క్యూరింగ్ చేయకపోవడంతో పగుళ్లు తేలుతాయని పేర్కొన్నారు. మండలాధ్యక్షుడు మధూకర్, నాయకులు వెంకటేశ్, అజయ్‌కుమార్, స్వామి, మధునయ్య పాల్గొన్నారు.

విద్యార్థి నాయకులను విడుదల చేయాలి

బెల్లంపల్లి, మార్చి 31 : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో అక్రమంగా అరెస్ట్ చేసిన విద్యార్థులు, విద్యార్థి సంఘం నాయకులను వెంటనే విడుదల చేయాలని ఏఐఎఫ్‌డీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రాజేంద్రప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో భూముల వేలాన్ని వెంటనే ఆపాలని పేర్కొన్నారు. విధ్వ